జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం | 30 | జనవరి | 2025 • పేజీలు : 8



## ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో...



## రేవంత్ రెడ్డిది ప్రజా పరిపాలన..
# కెసీఆర్‌ది గడీల పాలన...

2 లో..

- కేటీఆర్ వి దగుల్బాజీ మాటలు
- అధికారంలో ఉన్నప్పుడు దోచుకుని ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు
- మంత్రులను విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు
- బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే
- డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్
- నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

నల్లగొండలోని రైతుధర్నా కార్యక్రమంలో కేటీఆర్ దగుల్బాజీ మాటలు మాట్లాడారని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో...

## క్రీడలతోనే.... మానసిక ఉల్లాసం...
### ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి



**హాలియా, జనవరి 29 (ప్రజాజ్యోతి) :**

క్రీడలతో శారీరక వికాసంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలంలోని శ్రీనాధపురం శ్రీకృష్ణ బిపిఈడి కళాశాల మైదానంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుండి పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, క్రీడలలో రాణించినట్లయితే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.అనంతరం క్రీడాకారులను ఉత్తేజపరచడానికి బ్యాటింగ్ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.కె ఖాసీం, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం కోశాధికారి గణపురం నిరంజన్,రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు, కొండల్ యాదవ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. బుధవారం హాలియా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలను

మిగతా 2 లో...

## మీ అలసత్వం.... కూలీలకు శాపంగా మారొద్దు..!

### మళ్ళీ చెబుతున్నా... కూలీలకు 100 రోజులు పనులు కల్పించండి...!!

### సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం లో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జనవరి 29, (ప్రజాజ్యోతి):**

ఉపాధి హామీ పనుల కల్పనలో సిబ్బంది అలసత్వం కూలీలకు శాపంగా మారొద్దని.... ప్రభుత్వ నిర్దేశం ప్రకారం వంద రోజులు పనులు కల్పించాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ). పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023-2024 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై జరిగిన 14వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ఎమ్మెల్యే బి ఎల్ అర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ అధికారులు,సిబ్బంది

మిగతా 2 లో...

## మీ అలసత్వం.... కూలీలకు శాపంగా మారొద్దు....!



(మొదటి పేజీ తరువాయి...)

నిర్వాకంతో 20 రోజుల పనులు కూడా దక్కక కూలీలకు ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆత్మీయభరోసా పథకంకు దూరమయ్యారని గ్రామాల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా ఉపాధి సిబ్బంది ప్రభుత్వాలు నిర్దేశించిన ప్రకారం ప్రతి కూలీకి వంద రోజుల పని దినాలు కల్పించేలా విధులు నిర్వహించాలన్నారు. అధికారులు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని కోరారు. ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని చురకలు వేశారు. ఆత్మీయ భరోసా లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని కోరారు. అర్హులైన కూలీలకు పథకం దక్కేలా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీవో నవీన్ కుమార్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏపీవో కళావతి, విజిలెన్స్ ఆఫీసర్ వేణుగోపాలరావు, ఏవివో గౌతమి, ఏపిడి బాలకృష్ణ, టి ఏ చారి, ఎస్ఆర్పీలు డిఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోజువారి ఒపి, ల్యాబ్ సేవలు,ఫార్మసీ ఉద్యోగుల పనితీరు తదితర అంశాలపై పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు పనిచేస్తుందని ఈ కేంద్రంలో కొంత సిబ్బంది కొరత ఉందని తాత్కాలికంగా వాటి సమస్యను అధిగమించేందుకు ఆరోగ్య కేంద్రంలో ఉన్న సూపర్వైజర్ డిప్యూటేషన్ రద్దుచేసి ఇక్కడే డ్యూటీ చేసే విధంగా తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందాలని ఆరోగ్య కేంద్రాలలో అన్ని వసతులు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలకు ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడం ద్వారా ఆర్థిక భారం పెరుగుతుందని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్, బిపి,ఫార్మసీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కలెక్షన్ సెంటర్ ను తక్షణమే మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల ఆరోగ్య కేంద్రం అయినప్పటికీ ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే ఉండడం గతంలో ప్రభుత్వ జీవోలో పేర్కొనడం ద్వారా ఒకరు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని గుర్తు చేశారు. ఈ విషయాలపై రాష్ట్ర ఉన్నత అధికారులతో మాట్లాడి మరో వైద్యుని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,తాహాసిల్దార్ రఘు, వైద్యాధికారి రామకృష్ణ, ఆర్ ఐ నవీన్ తదితరులు ఉన్నారు.

## ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె మాడుగులపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోర్టల్ లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ, భూముల కు సంబంధించిన మాన్యువల్ ఫైళ్లను ఆమె తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆమె తహసీల్దార్ ను ఆదేశించారు. ఇప్పటివరకు ధరణి ద్వారా పరిష్కరించిన దరఖాస్తులు, ఫైళ్లను ఆమె పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మాడుగుల పల్లి తహసిల్దార్ ఉన్నారు.

# రేవంత్ రెడ్డిది ప్రజా పరిపాలన.. కెసిఆర్ ది గడీల పాలన

(మొదటి పేజీ తరువాయి...)

పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ గడీల పాలన సాగించాడని అన్నారు. ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వకుండా మోసం చేసిండని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని తండ్రి, కొడుకులు దోచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో ప్రజలు, రైతుల సమస్యల కోసం ధర్నాలు చేస్తే ధర్నా చౌకాను ఎత్తివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల కాలంలో అన్ని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, దోచుకున్నారని విమర్శించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కేటీఆర్ నల్లగొండకు వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య కోసం పోరాటం చేశాడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని గుర్తు చేసారు. మంత్రులను విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. ఇటీవల గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు జగదీశ్ రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. బయటకు వేర్వేరుగా కనిపిస్తున్నప్పటికీ బీఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒక్కటేనని పేర్కొన్నారు. ఇకనైనా కేటీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా అని అభివర్ణించారు. నల్లగొండ గడ్డ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నేతలకు సమస్యలు గుర్తుకొస్తున్నాయని ధ్వజమెత్తారు. కెసిఆర్ దేవరకొండకు వచ్చినప్పుడు సొరంగం మార్గాన్ని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానని, డిండి ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేసి ఫ్లోరైడ్ రక్కసి నుంచి విముక్తి చేస్తానని, నాగార్జునసాగర్ ఉప ఎన్నికలలో నెల్లికల్ ఎత్తిపోతల పథకం హామీ ఇచ్చి మోసం చేసారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల 10 వేల ఎకరాలకు 11 విడతలు ప్లాట్లకు, గుట్టలకు రైతుబంధు ఇచ్చారని తెలిపారు. గ్రామాలలో పేదలందరికీ ఇండ్లు ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేసారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు సబ్ స్టేషన్లు, గ్రామాలకు కోట్లాది నిధులతో రోడ్లు, నల్గొండ పట్టణంలో ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే కేటీఆర్ సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజా నాయకుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని స్పష్టం చేశారు. నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇక్కడి ప్రజలను నిలువునా మోసం చేశాడని విమర్శించారు. నల్లగొండలో రైతు మహా ధర్నా పేరుతో కొత్త డ్రామాకు తెర తీశారని ఆరోపించారు. నల్లగొండలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి తప్ప అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అధికారంలో ఉన్నప్పుడు దొరల పాలన సాగించిన కెసిఆర్, కేటీఆర్ మాటలను ప్రజలు ఇప్పుడు ఎవరు నమ్మడం లేదని అన్నారు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైవే రోడ్ల విస్తరణతో పాటు నల్గొండ జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, ఇబ్రహీం, జూలకంటి సైదిరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, కత్తుల కోటి,వజ్జ రమేష్ యాదవ్, కిన్నెర అంజి, గురిజ వెంకన్న, జానీ యాదవ్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దూషించిన కేసులో ఆరు నెలలు జైలుశిక్ష

*గరిడేపల్లి, జనవరి 29, (ప్రజాజ్యోతి):*

దూషించిన కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ నల్లగొండ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్ రోజా రమణి బుధవారం వెల్లడించారు. వివరాలు ప్రకారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబుషాపురం గ్రామానికి చెందిన నకిరకంటి వెంకటయ్య అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన గుండా లింగయ్య కి 2019 లో డప్పు కొట్టే విషయంలో గొడవ జరిగింది.ఈ క్రమంలో గుండా లింగయ్య తనను దూషించి దాడి చేసేందుకు ప్రయత్నించడని వెంకటయ్య గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో అప్పటి ఎస్ఐ ఎస్సై సైదులు కేసు నమోదు చేసి గుండా లింగయ్య ని అరెస్టు చేశారు.అనంతరం కోదాడ డిఎస్పి సుదర్శన్ రెడ్డి,రఘు లు ఈ కేసును దర్యాప్తు చేసి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసు బుధవారం తుది విచారణకు రాగా వెంకటయ్య ను దూషించిన విషయం రుజువు కావడంతో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎన్.రోజా రమణి లింగయ్య కు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ కేసులో మంచి ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్ఐ సైదులు,కోర్టు కానిస్టేబుల్ బొడ్డుపల్లి సైదులు ను అధికారులు అభినందించారు.

## రెవిన్యూ ఉద్యోగి అదృశ్యం...

### ఎడమకాలవపై స్కూటీ లభ్యం

### – గాలిస్తున్న పోలీసులు

*మిర్యాలగూడ, జనవరి 29, (ప్రజాజ్యోతి):*

కొత్తగా విధుల్లో చేరిన రెవెన్యూ ఉద్యోగి గత రాత్రి నుంచి అదృశ్యమయ్యాడు. వేములపల్లి వద్ద సాగర్ ఎడమ కాలువ వొడ్డు పై అతని స్కూటీ లభ్యం కావడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరిన నూనె ప్రవీణ్ కుమార్ మంగళవారం రాత్రి నుండి అదృశ్యమయ్యాడు. బెజ్జికల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ ఇటీవల గ్రూప్ ఫోర్ లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ అసిస్టెంట్గా సుమారు 20 రోజుల క్రితమే ఉద్యోగంలో చేరినట్లు సమాచారం. గ్రూప్ వన్ గ్రూప్, టు కు ప్రిపేర్ కావాలని, కచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తానంటూ తోటి సిబ్బందితో చెబుతూ ఉండేవాడని సమాచారం. కుమారుడు అదృశ్యంపై తల్లిదండ్రులు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో గాలింపు చేపట్టిన వారికి వేములపల్లి మండల కేంద్రం సమీపంలో సాగర్ ఎడమ కాలువ కట్టపై అతని స్కూటీ లభించినట్లు, అతని ఫోన్ సిగ్నల్ కూడా అక్కడే ఎండ్ అయినట్టు తెలియటంతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, ప్రమాదవశాత్తు పడిపోయాడా, లేక మరి ఏదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు

### అప్రమత్తమైన కండక్టర్ డ్రైవర్.

### త్రుటిలో తప్పిన ప్రమాదం



*మునగాల జనవరి 29 (ప్రజాజ్యోతి ):*

మునగాల మండలం జగన్నాధపురం పరిధిలో ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగడంతో వెంటనే అప్రమత్తమైన కండక్టర్, డ్రైవర్ లు. బస్సులో మోడల్ స్కూల్ కు వెళ్తున్న విద్యార్థులు ప్రయాణికులు ఉండడంతో హుటాహుటిన పక్కకు ఆపిందా అక్క విద్యార్థులను ప్రయాణికులను దింపడం జరిగింది. అక్కడే ఉన్న జగన్నాధపురం గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత మరియు మాజీ సర్పంచ్ భీష్మారావులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో విద్యార్థులను స్కూలుకు పంపించారు.

## ఘనంగా బొడ్రాయి 13 వ వార్షికోత్సవ దినోత్సవం



*మఠంపల్లి జనవరి 29 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామంలో బొడ్రాయి 13వ వార్షికోత్సవం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించినారు.బొడ్రాయి వార్షికోత్సవ సందర్భంగా గ్రామ పాడిపంటలు,ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గ్రామ దేవతను ప్రజలు కొలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్,మాజీ సర్పంచులు భూక్యా నాగు నాయక్,బానోతు నాగు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు భూక్య రవీందర్ నాయక్,సోషల్ మీడియా ఇన్చార్జి ఈశ్వర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆరోగ్యమైన ఆహారం పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ ప్రవీణ్

సదస్సుకు హాజరైన విద్యార్థులు

**ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

నిత్య జీవితంలో విద్యార్థులు ఆరోగ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా శారీరకంగా ఎదగడంతోపాటు చక్కగా విద్యను నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ ప్రదీప్ లు తెలిపారు. బుధవారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ కు చెందిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యమైన ఆహారం, అలవాట్లు అనే అంశంపై విద్యార్థులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారాలు అందించే ఆహారం వాటిని తీసుకోవడం వలన శరీరానికి అందే సూక్ష్మ పోషకాలు, అయోడిన్ లోపంతో కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్లు, ఫాస్ట్ ఫుడ్ తో జరిగే అనర్థాల గురించి విద్యార్థిలకు ప్రయోగాత్మకంగా వివరించారు. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కలిగే ప్రయోజనాల గురించి ఉదాహరణలతో ఆయన వివరిస్తూ ఆహారపు అలవాట్లు పై విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి అందులో విజేతులైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని ఎర్ర లక్ష్మి, కాంప్లెక్స్ హెచ్ఎం దాసరి మంజుల, స్వచ్ఛంద సేవ ప్రతినిధులు సత్యానంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రాండ్ టెస్ట్ గోడపత్రికను ఆవిష్కరించిన చింతకుంట్ల లక్ష్మారెడ్డి



**కోదాడ టౌన్, జనవరి 29 ( ప్రజా జ్యోతి ):**

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో... ఈనెల 30వ తారీఖున గురువారం ఉదయం 9:30 లకు కోదాడ ఎమ్మెస్ కాలేజీ నందు నిర్వహించే గ్రాండ్ టెస్ట్ గోడపత్రికను టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న మేద శక్తిని వారి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇలాంటి గ్రాండ్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అంతేకాకుండా పదవ తరగతి ఫైనల్ పరీక్షలకి వెళ్ళే విద్యార్థులకు ఇలాంటి గ్రాండ్ టెస్ట్ లు ఒక ధైర్యాన్నీ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, తోటపల్లి నాగరాజు, పవన్ కుమార్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా తరహాలో ఇళ్లు కూల్చివేత







**నిడమనూరు, జనవరి 29(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల కేంద్రంలో రెవిన్యూ , పోలీసులు అధికారుల సమక్షంలో హైడ్రా తరహ కూల్చివేతకు తెరలేపారు. దీంతో బుధవారం బాధిత కుటుంబాల సభ్యులు ఇంటి సమాన్లతో నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..నిడమనూరు మండల కేంద్రంలో సివిల్ జూనియర్ కోర్టుకు సమీపంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ భూమిలో గత 40 ఏళ్లుగా ఉప్పునూరి సాంబయ్య, గన్నెపల్లి కోటమ్మ, నాగిళ్ల ఎల్లమ్మలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని కోర్టు స్థలానికి స్థల సేకరణలో భాగంగా రెవిన్యూ అధికారులు పోలీసులతో కలిసి ఇళ్లను కూల్చివేశారు. ముందస్తుగా సబ్ కలెక్టర్,కోర్టు జెడ్జీ ఆదేశాల మేరకు బాధితులను నివాసాలు ఖాళీ చేయండి...ఇందిరమ్మ నివాసాలు మంజూరు చేయిస్తామన్నారు.అందుకే ఏలాంటి నోటీసులు లేకుండా రెవిన్యూ , పోలీసులు అధికారులు తమ ఇళ్లను కూల్చి వేయడంతో రోడ్డున పడ్డామని నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితులు తమ ఇళ్లల్లోని సామనులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో ఇళ్లను నిర్మించుకున్న వారికి ముందుగానే పోటీలసులు ఇచ్చామని, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి కూడా ప్రతిపాధించామని, నిబందనల ప్రకారమే కూల్చివేతలు చేపట్టామని రెవిన్యూ అధికారులు అంటున్నారు.

## మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఎక్సైజ్ జిల్లా సూపర్డెంట్ కు ఘనంగా సన్మానం



సైదులు సన్మానిస్తున్న జన హక్కుల పోరాట సమితి నాయకులు

**ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

ఎక్సైజ్ జిల్లా సూపర్డెంట్ సైదులు ను జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురి యాకయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ లు ఘనంగా సన్మానించారు. బుధవారం ఆలేరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు మోకు దెబ్బ జిల్లా నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కోళ్ల శ్రీశైలం, శారాజ్ పేట గౌడ సంఘం అధ్యక్షుడు దూడల లక్ష్మణ్ గౌడ్, నాయకులు దూడల సిద్ధయ్య గౌడ్, దూడల బిక్షపతి గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, దూడల రాజశేఖర్ గౌడ్, దూడల వెంకన్న గౌడ్, దూడల శ్రీధర్ గౌడ్, దూడల సంతోష్ గౌడ్, దూడల వేణు గౌడ్ తదితరులు ఉన్నారు.

## రోజువారి మందులతో క్షయ వ్యాధి నివారణ

–డిప్యూటీ డి ఎం హెచ్ వో జయ మనోరి



**హుజూర్ నగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి):**

రోజువారి మందులతో క్షయ వ్యాధిని మరింత సులభంగా తగ్గించవచ్చని డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరీ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ గోవిందాపురంలో నిర్వహించిన నీక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కల్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్టయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. చికిత్స కాలంలో రోగి పోషకాహార నిమిత్తం సొంత ఖర్చులతో నిక్షయ్ మిత్ర, స్థానిక హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ 800 రూపాయల విలువ గల కీట్ ను చికిత్స పూర్తయ్యే వరకు అందించనునట్లు తెలియజేశారు. ఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి ఉమా, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, సుమిత్ర, కౌన్సిలర్ సౌజన్య, పిహెచ్ఎన్ నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ, ఎల్ టి రమేష్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి ,వరలక్ష్మి, వెంకన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని వాసవి క్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో రాఘవేంద్ర సూపర్ మార్కెట్ వద్ద రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య రోజు తమ పితృదేవతల పేరున అన్నదానం నిర్వహిస్తే వారి ఆత్మ శాంతిస్తుందని దాతలకు తెలియపరచి స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం నిర్వహించారు. ఇకపై ప్రతి అమావాస్య రోజు ఇలాగే పేదలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని హుజూర్ నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు ( కొండలు ), కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి ఝాన్సీ రాణి, తిరిపిశెట్టి ప్రవళిక, కోశాధికారి కొండా లీలా, సభ్యులు తెలియపరిచారు. పేదల ఆకలిని తీర్చే ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వాసవి క్లబ్, వనితా క్లబ్ సభ్యులను సామాజిక కార్యకర్త ఆకుల రాము అభినందించారు.





## ఎమ్మెల్యే ఆశీర్వాదం పొందిన సాయికుమార్

**నాగారం జనవరి 29 ప్రజా జ్యోతి.**



నాగారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ తన పుట్టినరోజు ను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో సోషల్ మీడియా అది కీలకపాత్ర అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం ఏలమకంటి సోమయ్య మంగదుడ్ల దశరథ కన్నెబోయిన అంజయ్య గద్దల సైదులు దున్న పోతుల చంద్రశేఖర్ యాకస్వామి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తుల విరాళం అందజేత



*నార్కట్ పల్లి జనవరి 29( ప్రజా జ్యోతి )*

జనవరి 26 న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొని, పాఠశాల అభివృద్ధి కొరకు గ్రామస్తులంతా భాగస్వాములవుతామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటికి 100 – బడికి చందా " అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. బుధవారం పాఠశాల అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మామిడి సుధాకర్ రెడ్డి 1200 రూపాయలు, గోపన బోయిన సింహాద్రి 1200 రూపాయలు, మేక వెంకట్ రెడ్డి 500, జీడిమడ్ల చలపతి రెడ్డి 500, కొమిరెల్లి నర్సిరెడ్డి 500, కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ వంద రూపాయలు, బైరోజు భీష్మచారి 100 రూపాయలు, దాసరి శివ రాజు వంద రూపాయలు,తిరుగుడు యాదయ్య వంద రూపాయలు, మామిడి చిన్న వెంకటరెడ్డి 1200 రూపాయలు విరాళంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎఫ్సిబా మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి మరి కొంత మంది దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు.

## వీల్ చైర్ల పంపిణీ చేయడం అభినందనీయం ఆర్డీవో అశోక్ రెడ్డి



*నల్లగొండ జనవరి 29 (ప్రజాజిత్వం)*

ఇండియా క్రిస్టియన్ మినిస్టీరిస్ వారు దివ్యాంగులకు 14 వీల్ చైర్లను పంపిణీ చేయడం అభినందనీయమని నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల కావనెంట్ చర్చిలో బుధవారం ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షుడు జెస్సీ పాల్ బహుకరించిన 14 వీల్ చైర్లను కావనెంట్ చర్చెస్ స్టేట్ కోఆర్డినేటర్ సాల్మన్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ సహకారంతో దివ్యాంగులను గుర్తించి లయన్స్ క్లబ్ ఆప్ శక్తి ఇన్‌వాయిస్ సహకారంతో పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. వీరి సేవలు అన్ని గ్రామాలకు విస్తరించాలన్నారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి ఇన్‌వాయిస్ సభ్యులు డాక్టర్ ఝాన్సిరాణి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కె.వి.ప్రసాద్, కల్వారి కరుణ చర్చి ప్రెసిడెంట్, ఫాదర్ బిషప్ సమర్పన్‌కుమార్, శివశంకర్ సింహాద్రి, తుమ్ములూరి మురళిదర్‌రెడ్డి, కోడె సతీష్‌కుమార్, గట్టుపల్లి అశోక్ రెడ్డి, రామకష్ణ, ఐతరాజు మోహన్, పెండ్యాల సరిత, తొగట ఇందిర, డిప్యూటీ తహసిల్దార్ తబిత, ప్రీతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రేఖల భద్రాద్రి, సిస్టర్ గ్రేస్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

*ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):*

ఆలేరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మౌని అమావాస్య పురస్కరించుకొని దివిజా ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీకృష్ణారెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఆలేర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదానం చేసేందుకు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆలయంలోని గోమాతకు గ్రాసమందించేందుకు దాతలు ముందుకు రావాలని, వారికి స్వామి వారి కృప కటాక్షాలు కలుగుతాయని అన్నారు.

# నిధుల వినియోగంలో గత పాలకులు ఫెయిల్

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

మున్సిపాలిటీ పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే హాజరు..

హాలియా పట్టణ అభివృద్ధిపై ధీమా..






*హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి ) :*

గడచిన ఐదేళ్లలో హాలియా మున్సిపాలిటీకి మంజూరైన అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకోవడంలో గత పాలకులు ఫెయిల్ అయ్యారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి విమర్శించారు.దినదినాభివృద్ధి చెందుతున్న హాలియా పట్టణాన్ని పార్టీలకతీతంగా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బుధవారం హాలియా పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. గతంలో హాలియాను అభివృద్ధి పరచడంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు.ఆయన అభివృద్ధిని ఆదర్శంగా తీసుకొని వచ్చే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని పార్టీలకు అతీతంగా సుందరీకరిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు ఇల్లు చక్కదిద్దలేక బయట గొప్పలు అన్న చందంగా నిధులను సద్వినియోగం చేసుకోవడంలో సరైన కార్యాచరణ చేయలేదని విమర్శించారు. రాబోయే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేపడతామని ఇందులో భాగంగా పార్టీ ఏదైనా వార్డు అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయిస్తామని వివరించారు.శాస్త్రీయతకు విరుద్ధంగా కేవలం రాజకీయ ఉపాధి కోసమే గత పాలకులు హాలియా మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అర్థమవుతుందన్నారు. గతంలో గ్రామ పంచాయతీలో ఉన్న సుమారు 3600 మంది ఉపాధి కూలీలు మున్సిపాలిటీ ఏర్పాటు అనంతరం ఉపాధి కోల్పోయారని ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని గుర్తు చేశారు.ఇట్టి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందకపోవడంపై గతంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో చర్చించామని రాష్ట్రస్థాయిలో తీసుకుని నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వచ్చే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాజా మాజీ చైర్ పర్సన్ , కౌన్సిలర్లను ఆయన సన్మానించారు.కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ కాల్ సాని చంద్రశేఖర్,తాజా మాజీ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి,తాజా మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య,అన్నెపాక శ్రీనివాస్,వెంపటి పార్వతమ్మ శంకరయ్య,గౌని సుధారాణి రాజా రమేష్ ,చింతల దీప్తి,తక్కెలపల్లి ఎల్లమ్మ,ప్రసాద్ నాయక్,కోఆప్షన్లు చాపల సైదులు,డోమినిక్,సమీనా అన్వరుద్దీన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరు హస్తం నేతల కేనా?



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు

*ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):*

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు పథకాలను అర్హులైన వారికి అందజేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను హస్తం నేతలకే అధికారులు అందజేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలోని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన స్థానిక ఎస్ రెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించడంలో అధికారులు వివక్షత చూపిస్తున్నారని, ఉపాధి కార్మికులకు భరోసాగా ఉండేందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన వారికి అందించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్లు విచారణ జరిపి అర్హులైన వారికి, నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామాన్ని తిరిగి సర్వే చేయాలని, గతంలో పట్టణంలో ఉన్నవారికి ఇల్లు ఇవ్వడం జరిగిందని, దీనికి సంబంధించి అధికారి సమగ్రంగా సర్వే చేయలేదని అన్ని గ్రామాలలో ఉన్న వారికి ఇల్లు వచ్చాయని, ఉన్నవారికి రేషన్ కార్డులు మంజూరు చేశారని, ఉపాధి హామీ పనిలో పనిచేసిన వారికి సెంటు భూమిలేని వారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారికి న్యాయం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గ్యార అశోక్, కమిటీ సభ్యులు గ్యార భాస్కర్, పొన్నం లక్ష్మయ్య, లాజరస్, ఇసాక్ లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## వేల గొంతుకలు లక్ష డప్పులు మహాసభను విజయవంతం చేయాలి




యం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇటికాలా అంజయ్య మాదిగ

*అడ్డగూడూరు జనవరి 29 (ప్రజా జ్యోతి)*

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాలను సారం ఎమ్మార్పీఎస్ సంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు మండల అధ్యక్షులు ఇటికాల అంజయ్య ఆధ్వర్యంలో జనవరి 7న హైదరాబాదులో జరుగు వేల గొంతుకలు లక్ష డప్పులు సంస్కృతిగా ప్రదర్శన సభను జయప్రదం చేయాలని అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డప్పుల ప్రదర్శన ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి కూరేళ్ల మహేష్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీలో ఉన్న 59 ఉప కులాలకు జనాభా తమాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుంది. అందుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరిలో హైదరాబాద్ లో తలపెట్టిన వేల గొంతుకలు లక్ష డప్పుల సంస్కృతి మహా ప్రదర్శన ను జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఏబిసిడి వర్గీకరణ జరిగేల సెంట్రల్ లో తీర్మానం చేసేలా ఒత్తిడి తీసుకురావాలని అందుకు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ వెంకటయ్య, బోట్ల అనిల్, నిర్మాల వెంకటేష్, బోనాల మహేందర్, ఇటికాల ఎల్లేష్, మంద విష్ణు, ఇటికల హరికృష్ణ, చెడు రవి, ఎడ్ల రవి,నిర్మాల సందీప్, మందుల అంజయ్య, బాలెంల బాబు, పనికిర సూర్య, ఈదుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారూ.... జీతాల్లేక మూన్నేళ్లు సారూ....!

వినతిపత్రం అందించిన ఉపాధి సిబ్బంది

*మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):*



మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామంటూ... బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్) కి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం లో పాల్గొన్న ఎమ్మెల్యేకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం తో మాట్లాడి తమ జీతాలు వెంటనే ఇచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు.

# పైప్ లైన్ వెడల్పు 20 మీటర్లే - ఆర్డీవో శ్రీనివాసులు

★ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం

★ రైతుల అభ్యంతరం, వ్యతిరేకమని రైతుల వినతి పత్రం

★ కొంతమంది రైతులు ఎకరానికి 50 లక్షలు డిమాండ్

★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీవో హామీ



*చింతలపాలెం జనవరి 29 (ప్రజా జ్యోతి ) :*

పైపులైను వెంబడి ఎటువంటి దారి, లైటింగ్ నిర్మించడం లేదని, కేవలం 20 మీటర్ల వెడల్పుతో పైప్ లైన్ నిర్మిస్తున్నామని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో కొత్తగా నిర్మించబోయే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ ద్వారా నష్టపోయే బాధిత రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ కి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా బాధి త రైతులలో ఎవరి పేర్లు అయినా రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, రైతుల అభ్యంతరాలు తెలిపితే మళ్ళీ రైతుల సమక్షంలో సర్వే చేస్తామని అన్నారు. పైపులైను వెంబడి ఎటువంటి దారి, లైటింగ్ నిర్మించడం లేదని, కేవలం 20 మీటర్ల వెడల్పుతో పైప్ లైన్ నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం కొంతమంది రైతులు ఇప్పటికే శివగంగ ఎత్తిపోతల పథకం వల్ల భూమి నష్టపోయామని మళ్లీ అదే భూమిలో పైప్ లైన్ వద్దని వినతి పత్రం అందజేశారు. మరికొంత మంది రైతులు 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఎమ్మార్వో సురేందర్ రెడ్డి, ఆర్ఐ వాసుదేవ రావు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సుందరమౌళేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వెంకట రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహత్యం, రైతులు హనిమిరెడ్డి, మౌలాలి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, సాలర్, మదర్ సాబ్, రామారావు చింతలపాలెం బాధిత రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ఆటో కార్మికులకు ఆలేరు ఎస్సై అవగాహన

**ఆటో కార్మికుల నిర్దేశించి మాట్లాడుతున్న ఎస్సై రజనీకర్**



*ఆలేరు జనవరి 29 (ప్రజాజ్యోతి):*

రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు ప్రమాదాలపై ఆలేరు పట్టణంలోని ఆటో కార్మికులకు ఆలేరు ఎస్సై రజనీకర్ అవగాహన నిర్వహించారు. బుధవారం సాయంత్రం ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలలో సరైన భద్రత పాటించకపోవడం అని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మద్యపానం సేవించడం ద్వారా వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, వాహనాల ఫిట్నెస్ కూడా ఒక ముఖ్య కారణమని డ్రైవర్లు శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్ గా ఉండాలని, వాహనానికి సంబంధించి కీలక డాక్యుమెంట్లు ఉండాలని, వాటిని ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ట్రైన్ ఎస్సై ఎండి ఫైజల్, కానిస్టేబుల్ ప్రసాద్, యాకూబ్ పాషా, ఈ రమేష్, డి మహేష్, ఆటో కార్మికులు అంజయ్య, రవి కుమార్, దూడల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కుల వివక్షతో దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

*నార్కట్ పల్లి జనవరి 29( ప్రజా జ్యోతి )*

ప్రేమ వివాహం చేసుకున్న దళిత యువకుడ్ని కుల వివక్షతో దారుణంగా చేసిన నిందుతులను కఠినంగా శిక్ష్మించాలని మాల మహానాడు జిల్లాఅల్లే పరమేష్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రేమ వివాహం చేసుకున్న దళిత కులానికి చెందిన వడ్లకొండ కృష్ణను గౌడ కుల సామాజిక వర్గానికి చెందిన అతని భార్య భార్గవి అన్న నవీన్ కుటుంబ సభ్యులు నమ్మించి మోసం చేసి అతి దారుణంగా అత్య చేయడం విచారకరమని హత్య చేసిన నిందితులను అన్ని ప్రజాల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు అల్లే పరమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ వడగండ్ల కృష్ణను అతి దారుణంగా హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్ష్మించాలని, ఈ ఘటనపై త్వరగా విచారించేందుకు ప్రత్యేక కోటను ఏర్పాటు చేసి, నిందితులకు కఠిన చర్యలు పడేవిధంగా పోలీస్ యంత్రాలను కృషి చేయాలని కోరుతూ అదే విధంగా మరణించిన కుటుంబ సభ్యులకు ఒక కోటి రూపాయల ఏసుక్రీస్తు అందజేసి, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందజేసే ఆదుకోవాలని ఆయన కోరారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం




*నకిరేకల్, జనవరి29 (ప్రజా జ్యోతి )*

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య సందర్భంగా శివకోటి కిష్టయ్య సుశీల జ్ఞాపకార్థం వారి మనవడు శివకోటి సంతోష్ మానస సహకారంతో 150 మందికి నకిరేకల్ పట్టణ సెంటర్ వద్ద అన్న ప్రసాదం వితరణ చేశా రు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, డిస్టిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివకోటి ఆంజనేయులు గుప్త, జోన్ చైర్మన్ గుండా నరేందర్, క్లబ్ కార్యదర్శి సంతోష్, అధ్యక్షులు గుడిపాటి రవి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి రేపాల మనోజ్ కుమార్, పాల్గొన్నారు.

## వాగులో స్కూటర్ అదుపుతప్పడంతో భార్యాభర్తలకు గాయాలు

**చికిత్స పొందుతున్న రాంనర్సయ్య**

*ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో ఉన్న వాగు పై స్కూటర్ అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆలేరు పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన సందేన రాంనర్సయ్య, భార్య లక్ష్మి జనగామ మండలం పోచన్నపేటలో లక్ష్మి చిన్నాన్న మూడు రోజుల దిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బుధవారం ఇరువురు స్కూటర్ పై పోచన్నపేట నుండి ఆలేరు ఎస్సీ కాలనీకి తిరిగి వస్తున్న క్రమంలో కొలను పాక సమీపంలోని వాగుపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహం గుండా స్కూటర్ నడుపుతూ ప్రవాహ ఉధృతికి స్కూటర్ నుండి కింద పడి వాగులో కొట్టుకపోవడంతో, ఆ రహదారి గుండా వస్తున్న కొందరు యువకులు వారిని రక్షించి 108 అంబులెన్స్ ద్వారా జనగాం ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించారు. ఈ సంఘటనలో రాంనర్సయ్యకు ఎడమ చేతి విరుగగా, లక్ష్మికి గాయాలయ్యాయి. ఇటీవలనే ఆ వాగు పై టూ వీలర్ నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు పడి గాయాలు అయిన సంఘటన మరువకముందే ఈ సంఘటన జరగడం పట్ల వాహనదారులు దానిపై ప్రయాణించాలంటే భయపడుతున్నారు.





## కందుల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలి



*హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి ) :*

ప్రస్తుత సీజన్ కు గాను హాలియా మార్కెట్ యార్డులో ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కాల్సాని చంద్రశేఖర్ యాదవ్ లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాలియాకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ ను కలిసి విన్నవించారు.కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత రైతులకు లాభం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత సీజన్ లో బహిరంగ మార్కెట్ లో దళారులు కందుల మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హాలియా మార్కెట్ యార్డులో సిబ్బందికి కొరత లేదని ఈ సీజన్ కు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల కష్టాలు తీరుతాయని అన్నారు. కందుల కొనుగోలు కేంద్రం విషయమై ఇప్పటికే పలుమార్లు మీ దృష్టికి తీసుకు వచ్చామని తెలిపారు.కాగా ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇప్పటికే కందుల కొనుగోలు కేంద్రం విషయమై జిల్లా పౌరసరఫరాల అధికారులతో మాట్లాడానని ఏర్పాటు విషయంపై అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ రఘు,ఆర్ఐ నవీన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ వజ్రోత్సవ వేడుకలు

**స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా**

**జనవరి 31 రోజు నిర్వహించే వేడుకలకు మంత్రి రాక**

**ప్రిన్సిపాల్ హృదయ్ కుమార్ రెడ్డి**

*నల్లగొండ జనవరి 29 (ప్రజా జ్యోతి )*

సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ ని స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ హృదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనవరి 31 రోజు నిర్వహించే ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చెప్పారు.బుధవారం నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్డు లోని సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1965 లో పాఠశాలను స్థాపించిన నాటి నుండి నేటి వరకు 60 ఏళ్ల కాలంలో వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు.వజ్రోత్సవ వేడుకలు ఈనెల 31న సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. పూణే ప్రావిన్స్ చైర్మన్ మరియు ప్రావిన్షియల్ సుపీరియర్ జైకో గెర్వాసిస్ అధ్యక్షత వహించే ఈ వజ్రోత్సవ వేడుకలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైకోర్టు మాజీ జడ్జి, రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్ లు ప్రత్యేక అతిధులుగా హాజరుకానున్నారని తెలిపారు. సేవా దృక్పథంతో తమ విద్యాసంస్థను నడుపుతున్నామని, అదే తమ నినాదమని అన్నారు. కుల,మత,లింగ బేధాలు లేకుండా విద్యార్థులందరికీ సంపూర్ణమైన విద్యను అందజేస్తున్నామని, ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ తెలుసని అన్నారు. పాఠశాల వజ్రోత్సవ వేడుకలను గత ఏడాది జూన్ 25న ప్రారంభించామని, నాటి నుండి నేటి వరకు అంతర్ పాఠశాలల క్రీడా పోటీలతోపాటు ఎన్నో రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు 22 మంది ప్రిన్సిపాల్స్ పనిచేశారని, వారంతా ఈ విద్యా సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. తాను ప్రిన్సిపాల్ గా ఉన్న సమయంలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉందని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో సెయింట్ ఆల్ఫోన్సస్ ప్రైమరీ స్కూల్ ఇంచార్జి కేథరీన్,పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, జిలాని,స్పర్జన్, పాఠశాల ఉపాధ్యాయులు బాలశౌరి రెడ్డి, జయంత్ కుమార్,సుందరి, లూర్దు రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఏచూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు తదితరులు ఉన్నారు.

## పెద్దగట్టు జాతరకు నిధులు విడుదల చేయాలి



*హాలియా, జనవరి 29 (ప్రజాజ్యోతి ):*

తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరైన పెద్దగట్టు జాతర (గొల్ల గట్టు) కు నిధులు విడుదల చేయాలని నల్లగొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలో ఎంపీ రఘువీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గత బిఆర్ఎస్ పరిపాలనలో జాతరను నీరుగార్చి భక్తులకు అనేక ఇబ్బందులకు గురి చేశారాని గుర్తు చేశారు. ప్రజాపాలనలో జరగబోయే మొదటి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్న సందర్భంగా ఎటువంటి ఆటంకాలు సంభవించకుండా అధిక నిధులు మంజూరు చేసి సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనికి ఎంపీ రఘువీర్ రెడ్డి సానుకూలంగా స్పందించి జిల్లా మంత్రి ముఖ్యమంత్రితో జాతరకు సరిపోయి నిధులను విడుదల చేసే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోడిందుల రాజశేఖర్, జంపుల అరవింద్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకేనా

*నడిగూడెం ,జనవరి 29, ప్రజా జ్యోతి:*



పైలెట్ ప్రాజెక్టు గ్రామాల రైతులకే రైతు భరోసా అందించడం తగదని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ అన్నారు. బుధవారం నడిగూడెంలో పాత్రికేయలతో మాట్లాడుతూ 70 లక్షల మంది రైతు లు ఉంటే, 5 లక్షల మందికే రైతు భరోసా నిధులు విడుదల చేసి మిగిలిన రైతులకు అన్యా యం చేశారన్నారు. పైలెట్ పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు రైతు భరోసా అందించి మిగిలిన గ్రామాలలో సన్న,చిన్న కారు రైతులు పరిస్థితి ఏమిటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు..

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



*నార్కట్ పల్లి జనవరి 29 ( ప్రజా జ్యోతి )*

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపేనా అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు వేల గొంతు కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బోడ ఎల్లయ్య, మేడి నరసింహ, చింత సైదులు,లింగాల యాదయ్య, మేడి శంకర్ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇంద్రకంటి ఈశ్వర్, ఉపాధ్యక్షుడుగా దండు లింగయ్య, మెడి గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రవి, కార్యదర్శి దండు కృష్ణ, కోశాధికారి సిర్పంగి దిలీప్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దండు శంకర్, ఇంద్రకంటి సుదర్శన్, మేడి ఉపేందర్, తీగల బాలస్వామి, దండు ప్రసాద్, మేడి నవీన్, మేడి ఎల్లేష్, మేడి రామలింగయ్య, దేవి కుమార్, దండు ఎల్లయ్య, కృష్ణయ్య ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అడ్డదారుల్లో అనర్హులకు ప్రమోషన్లు కల్పిస్తే ... ధర్నాలు చేస్తాం...!

**టీజీ ఈఈ 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు**



*మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి):*

మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధి లో లైన్ మెన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి లైన్ ఇన్స్ స్పెక్టర్ గా అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చేందుకు ... స్థానిక అధికారులు లైన్ క్లియర్ చేస్తున్నారని... అనర్హులకు ప్రమోషన్లు ఇస్తే ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని ఐఎన్ టీయూసీ టీజీ ఈఈ 327 యూనియన్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. ఇటీవల సదరు లైన్ మెన్ విద్యుత్ శాఖలోని తన పై అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన విషయంలో సీఎండీ నుంచి వచ్చిన ఆదేశాలతో సస్పెండ్ అయ్యారని చెప్పారు. ప్రమోషన్ లో భాగంగా తన డ్యూటీలపై అనుకూలమైన రిపోర్టు లు ఇవ్వాలని ఎఈ స్థాయి అధికారిపై అసభ్య పదజాలంతో దూషించాడని,ఇదే విషయమై పై అధికారికి సదరు ఎఈ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. లైన్ మెన్ గా తాను విధులు నిర్వర్తించే చోట ఉండకపోగా ఏఈ పై ఒత్తిడి తెచ్చి తనకు అనుకూలంగా రిపోర్ట్స్ తెప్పించుకోన్నాడని,ఈ విషయమై పై అధికారులు విచారణ చేస్తున్నట్టు చెప్పారు. లైన్ మెన్ గా ఉన్నటువంటి ... సదరు వ్యక్తి విధుల్లో చేరిన నాటి నుంచి సక్రమంగా విధులు నిర్వర్తించకుండా తనపై అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ,ప్రలోభాలకు గురిచేసి అధికారులను ఇబ్బందులకు గురి చేసినట్లు విజిలెన్స్ రిపోర్ట్ సైతం నిర్ధారించిందన్నారు.ఆ రిపోర్టుపై చర్యలు తీసుకోకపోగా సదరు లైన్ మెన్ కు ప్రమోషన్ ఇచ్చేందుకు కొందరు అధికారులు ప్రయత్నం చేయటం తీవ్రంగా ఖండిస్తున్నట్లు యూనియన్ నేత రాజేశ్వరరావు అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అధికారులను విజ్ఞప్తి చేశారు.

## కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం



*మునగాల, జనవరి 29, ప్రజాజ్యోతి)*

మునగాల మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు కుమార్తె శ్రావ్య పుట్టినరోజు సందర్భంగా మునగాలలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంగళం రాంబాయమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలియడంతో ఆమెకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్ ,కాలేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా కాంపాటి సందీప్



*మఠంపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి*

మాదిగ జర్నలిస్టులను బలోపేతం చేస్తూ లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సూర్యాపేట జిల్లా నూతన సహాయ కార్యదర్శిగా మఠంపల్లి మండలానికి చెందిన కాంపాటి సందీప్ ను నియమిస్తూ ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకట్ రత్నం మరియు పడిశాల రఘు జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంపాటి సందీప్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంజీఎఫ్ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేస్తానని తెలిపారు.ఎంజెఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకుల సూచనల సలహాల మేరకు మాదిగ జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇందిరా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

*మునగాల జనవరి 29 ప్రజాజ్యోతి )*



మున గాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో దేవరశెట్టి లింగయ్య జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని జగదాంబ కుమారులు దేవరశెట్టి శంకర్రావు దేవరశెట్టి నాగేశ్వరరావు సహకారంతో వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి నరేందర్ (సెక్రటరీ), వెంపటి ప్రసాద్ (కోశాధికారి), పంబ గీతా దేవి, బెలితే భరత్, బోనాల సైదారావు , కొండూరి మాధవి , వంగవీటి నాగరాజు ,వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు, చండూరి నాగమహేశ్వరరావు, గుడుగుంట్ల సాయి మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

## చెరువులో మునిగి మత్స్యకారుడు మృతి

*నిడమనూరు, జనవరి 29 (ప్రజాజ్యోతి ):*



చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన నిడమనూరు మండలంలోని వెంగన్న గూడెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంగన్న గూడెం గ్రామానికి చెందిన గుండు రాంబాబు (35) మంగళవారం ఉదయం శివారులోని నల్ల చెరువులో చేపలు పట్టడానికి చెరువులోకి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బుధవారం కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి వెతకడంతో చెరువులో తెప్ప తిరగబడి ఉండి రాంబాబు మృతదేహం కనిపించింది. చేపలు పట్టే సమయంలో తెప్ప తిరగబడడంతో రెండు కాళ్లకు వలలు చుట్టుకోవడంతో చెరువులో మునిగి చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ ఆర్టీసీ బస్ డీ కొని వ్యక్తికి గాయాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 29 (ప్రజాజ్యోతి ):*




ప్రైవేట్ ఆర్టీసీ బస్ డీ కొని వ్యక్తికి గాయాలైన సంఘటన హుజూర్ నగర్ మండల పరిధిలో చోటు చేసుకుంది హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన సారెడ్డి వెంకట్ రెడ్డి తన సొంత పని నిమిత్తం మోటార్ సైకిల్ పై హుజూర్ నగర్ కు వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లుచుండగా మార్గమధ్యలో మణుగూరు డిపోకు చెందిన టీఎస్ 28 టిబి 3324 నెంబర్ గల బస్ డ్రైవర్ గోపాలపురం గ్రామశివారోలో వెనుక నుండి డీకొట్టగా తలకు, కాళ్లకు, చేతులకు గాయాలు అయినాయని వెంకట్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# జాన్ పహాడ్ ఐకెపిలో ఖాళీ బస్తాలు చెదలు

సివిల్ సప్లై మంత్రి ఇలాకాలో అధికారుల నిర్లక్ష్యం..

సుమారు రెండు వేల బస్తాలను రోడ్డుపై వదిలేసిన

డిఆర్డిఏ అధికారులు.

పాలకవీడు మండలంలో ఓ డి.ఆర్.డి.ఎ – సి.సి వదిలేసినట్లు ఆరోపణలు..

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

*పాలక వీడు, జనవరి 29 (ప్రజా జ్యోతి ):*



సూర్య పేట జిల్లా పాలకీడు మండలం లోని ఐకేపీ కేంద్రం జానపహాడ్ గ్రామం లో అక్టోబర్ నెలలో ప్రారంభ మైన సేర్ప్ ఐకెపి కేంద్రానికి తెచ్చిన గోనె సంచులను నిరుపయోగంగా వదిలేశారు. వీటి విలువ సుమారు రెండు లక్షలకు పైగానే ఉంటుందని అంచనా..జాన్ పహాడ్ సెంటర్ ఇన్చార్జి సిసి నిర్లక్ష్యానికి నిదర్శన ప్రభుత్వ సొమ్మును రోడ్డు పక్కన పడేసి సుమారు నాలుగు నెలల నుండి రోడ్డు పక్కన పడి ఉన్న గోనె సంచులు మంచుకి తడుస్తూ ఎండకు ఎండుతూ చెదలు పట్టి ఎలుకలు కొరికి కొత్త గోనె సంచులు నిర్లక్ష్యానికి గురవుతు న్నాయి. రైతుల నుండి ధాన్యం కొను గోలు చెయ్యడానికి తెచ్చిన గోనె సంచులకు భద్రత కపించకుండా గోనె సంచులలో ఒక్క ధాన్యపు గింజ కూడా కొనుగోలు చేయకుండా లక్షల రూపాయలు విలువ చేసే గోనె బస్తా లను గాలికి వదిలేశారు. రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఇలా కాలోనే ఇలా నిర్లక్ష్యానికి గోనె సంచులు గురవ డంపై స్థానికులు రైతులు మండిపడు తున్నారు. లక్షల విలువైన ప్రభుత్వ పౌర సరఫరాల సొమ్మును రోడ్డు పై పడవేసిన డి.ఆర్. డి.ఏ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# సొంత ఖర్చుతో పైపులైన్ రోడ్డు మరమ్మతులు

మానవత్వంతో శభాష్ అనిపించుకుంటున్న వెంకన్న



*మోతె జనవరి 29( ప్రజా జ్యోతి ):*

స్వార్థంతో పరుగులుపెడుతున్న ఈ రోజుల్లో ఏ పని చేస్తే లాభం అధికంగా వస్తుంది అని ఆలోచించే నేటి సమాజంలో కూడా కొందరు మానవతా వాదులు సేవ చేసే గుణమొన్నోళ్లు ఉన్నరు అనడానికి ఉర్లుగొండ గ్రామానికి చెందిన మొక్క వెంకటేశ్వర్లులే నిదర్శనం..అసలు విషయానికి వస్తే సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో గుడి ముందు పైపు లైన్ వెపించి దయనీయంగా ఉన్న రోడ్లను సొంత ఖర్చులతో జేసిబి ట్రాక్టర్ మట్టి తోలకం ఇవ్వన్నీ చేసి శభాష్ అనిపించుకున్నాడు మొక్క వెంకటేశ్వర్లు ఆయన చేసిన మంచి పని పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు..ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కంపాటి వెంకన్న,వెంకటారములు, కాంద్యా నాయక్, కోటయ్య,ఆదినారాయణ ,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై టిప్పర్ డ్రైవర్లకు ఎస్సై అవగాహన



*భూదాన్ పోచంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి)*

రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని భూదాన్ పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని దేశముఖి గ్రామంలో టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణం సరైన భద్రత పాటించకపోవడం అని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మద్యపానం సేవించడం ద్వారా వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని డ్రైవర్లు శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్ గా ఉండాలని, వాహనానికి సంబంధించి కీలక డాక్యుమెంట్లు ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# పన్ను కడతారా..జప్తు చేయమంటారా..!

– ఎగవేతదారులకు నోటీసులు అందించిన అధికారులు

– మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సుమారు 2.78 కోట్ల బకాయిలు

*మిర్యాలగూడ,జనవరి 29, ( ప్రజాజ్యోతి ):-*



ప్రత్యేక అధికారుల పాలన మొదలు కాగానే అధికారులు కూడా చూపిస్తున్నా రు.....ఇచ్చిన గడువు లోగా బకాయి పడ్డ పనులు చెల్లించకుంటే.... ఆస్తులు జప్తు చేస్తామంటూ మిర్యాలగూడ పట్టణంలో బకాయి దారులకు బుధవారం అధికారులు నోటీసులు అందజేశారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 2.78 కోట్ల రూపాయలు బకాయి ఉండగా, సుమారు 100 మంది ఎగవేతదారులు ఉన్నట్లు గుర్తించి నోటీసులు అందజేసే కార్యక్రమాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఆదేశాలతో ప్రారంభించారు. స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరీ మొదటిరోజు పెద్ద బకాయిదారులు కొంత మందికినోటీసులు అందజేశారు. ఇందులో భాగంగా సుమారు 13 లక్షల బకాయి ఉన్న మినా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరిం గ్ సైన్స్ కార్యాలయ అధికారులకు, ఇల్లు,దుకాణ సముదాయాలకు సుమారు తొమ్మిది లక్షల బకాయిలు ఉన్న జె. జానారెడ్డి కి, హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆలయ దుకాణదారులు సుమారు 6 లక్షల రూపాయలు గత ఐదారు సంవత్సరాల నుంచి బకాయిలు న్నారని గుర్తించి నోటీసులిచ్చే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. బకాయిదారులకు మౌఖింగా సమాచారం అందిస్తున్నారు. నోటీసు ఇచ్చిన గడువులోగా పన్నులు చెల్లించకుంటే జప్తు ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా గడచిన ఏడాది, బకాయిల వసూలు స్పెషల్ డ్రైవ్ నేరుగా చేపట్టారు. మొత్తం మున్సిపాలిటీలో ఇప్పటివరకు రూ.16 కోట్ల రూపాయల మేర ఆస్తి, నీటి,నల్లా పన్నుల వసూలు లు ముమ్మరం చేశారు.

# ఔరా.. అనిపించేలా...!

నమూనా 'ఇందిరమ్మ ఇంటి 'ని నిర్మించాలి

– అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



*మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందించే ఇందిరమ్మ ఇళ్లు ఎలా ఉంటాయో అని ఎదురుచూసే ప్రజలకు ఔరా ఇందిరమ్మ ఇల్లు అనేలా నమూనా ఇంటిని పూర్తిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో 40 రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. నమూనా ఇంటిని మండలంలోని ప్రజలందరూ చూడటం వలన ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన పెరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో కూడా నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రయత్నిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా నిర్మించే ఇల్లు సామాన్యుల మనసు హత్తుకునేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, పి ఆర్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో ఆంజనేయులు



*మోతె జనవరి 29 (ప్రజాజ్యోతి):*

మోతె మండల కేంద్రంలో బుధవారం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంపీడీఓ ఆంజనేయులు ఆవిష్కరించారు. తదనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ..... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలియజేశారు.ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక ప్రజల సమస్యలు వెలికితీయడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది గ్రామ కార్యదర్శి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పిఎస్ అధ్యక్షుడిగా నర్సయ్య

*నాగారం జనవరి 29 ప్రజా జ్యోతి.*



ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి నరసయ్య ఉపాధ్యక్షులుగా అందె శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మందుల వెంకన్న కోశాధికారిగా ఆకారపు శ్రీను కార్యదర్శిగా తీగల వంశీ ప్రచార కార్యదర్శిగా కొమిరే పవన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఆకారపు వెంకటయ్య మామిడి మల్లయ్య పంది అవిలయ్య అందె మైసర్ పంది సుధాకర్ అందె జాని ప్రసాద్ ఎర్ర నరేష్ ఎర్ర రాంబాబు దాసరి శ్రావణ్ కుమార్ అందె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి రంగశాయిరెడ్డికి చిత్ర పటానికి నివాళ్లు ఎంపీ, ఎమ్మెల్యే



**నిడమనూరు,జనవరి 29(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి రంగశాయి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బుధవారం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు తుమ్మడం గ్రామంలో యడవల్లిరంగశాయి రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డీసీసీ కేతావత్ శంకర్ నాయక్, నిడమానూరు మార్కెట్ చైర్మన్ సత్యం,హాలియ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,యడవల్లి వల్లభ్ రెడ్డి,విక్రంరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,అనుముల శ్రీనివాస్ రెడ్డి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బిట్టు రవి కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గోన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**భువనగిరి, జనవరి 29 , (ప్రజాజ్యోతి ):** భువనగిరి పట్టణం లో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు కీ,శే కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ చేనేత కార్మికులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, అధ్యక్షులు చిక్క వెంకటేష్వర్లు జిల్లా గౌరవ అధ్యక్షులు వంగరి బాల నర్సయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా అధికారి నర్సింహారావు




**భువనగిరి, జనవరి 29, (ప్రజాజ్యోతి )** భువనగిరిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో అలింకో కార్పొరేషన్ వారు అసెస్మెంట్ క్యాంపు నిర్వహిం చారు.దివ్యాంగులకు ఎయిడ్స్ అండ్ అప్లైయన్స్ ఇచ్చుటకు దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ క్యాంపు నందు భువనగిరి,బీబీనగర్ బొమ్మల రామారం, పోచంపల్లి మండలాల నుండి వచ్చిన దివ్యాంగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో, జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు సిడిపిఓ,శైలజ సూపరిండెంట్ ,శశి కళ తదితరులు పాల్గొన్నారు.

# స్థాయిని మించి మాటలు మాట్లాడటం సరికాదు

**టిఆర్ఎస్ హయాంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాం**

**గ్రామసభల్లోనే తెలిసింది మీ సంవత్సర పాలన**

**స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి**



**అనంతగిరి జనవరి 29 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తన స్థాయిని మించి మాటలు మాట్లాడడం సరికాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను నువ్వు, నువ్వు అని సంబోధించడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే మండలంలో చేసిన అభివృద్ధి గురించి మీకు తెలియదాని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న శంకుస్థాపనలకే పరిమితమైన పథకాలనీ ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పై నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి భయపెట్టిస్తే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పాలన అంతా గ్రామసభల్లోని తేలిపోయిందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అఫ్జల్, ఏడుకొండలు, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, బోస్ ,ప్రచార కార్యదర్శి సైదా, మట్టపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం






**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు దోహదపడతామని ప్రతిజ్ఞ చేశారు**

**డ్రగ్స్ భూతాన్ని పారదోలడంలో తల్లిదండ్రులు, పౌరులు, ఉపాధ్యాయులు సహకరించాలి**

**తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో**

**నల్గొండ జనవరి 29 (ప్రజాజ్యోతి)** నల్గొండ పట్టణం లోని కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని జూనియర్ కళాశాల మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విడివిడిగా యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది.ఈ అవగాహన కార్యక్రమాలలో ఆర్ ఎన్ సి సి నల్గొండ మరియు సూర్యాపేట,టి జి ఏ ఎన్ బి డి.ఎస్.పి బిక్షపతి రావు మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క పరిణామాలు, మాదకద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ పదార్థాల యొక్క దుష్ప్రభావాలు మరియు డ్రగ్స్ భూతాన్ని పారదోలడంలో తల్లిదండ్రులు, పౌరులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల బాధ్యతలను కూడా వివరించింది. చట్టవిరుద్ధమైన డ్రగ్స్ వినియోగం మరియు రవాణా గురించి ఎవరైనా టి జి ఏ ఎన్ బి టోల్ ఫ్రీ నంబర్ 1908కి సమాచారం ఇవ్వవచ్చని పాల్గొనేవారిని విజ్ఞప్తి చేశారు. ఇట్టి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు దోహదపడతామని ప్రతిజ్ఞ చేశారు. అవగాహన కార్యక్రమం అనంతరం డ్రగ్స్ పై యాడ్స్ ప్లే చేసి పోస్టర్లు విడుదల చేశారు. ఇంకా చాలా మంది విద్యార్థులు స్వచ్ఛందంగా యాంటీ డ్రగ్స్ సోల్జర్స్‌గా చేరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కేపీఎంజి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మేరుగు రాకేంద్ మరియు లెక్చరర్లు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు .మరో కార్యక్రమంలో కే పి ఎం జి. ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.నర్సింహ, నల్గొండ ఎస్సె శంకర్, వైస్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం



**నాంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి ):** ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు అవార్డు గ్రహీతకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని, నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగ ని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇది మాదిగలకు, అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టం ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు కొండ్రవల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆక శివ, నాయకులు బుషిపాక ఏడుకొండలు, ఎదుల్ల రాములు, యాదగిరి, గాదేపాక రమేష్, ప్రవీణ్, జోగు యాదయ్య, లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ తోనే గ్రామాల అభివృద్ధి - నందిరెడ్డి ఇంద్రారెడ్డి

**సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**



**చింతలపాలెం జనవరి 29 (ప్రజా జ్యోతి ):** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం రేబల్లె గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే సాధ్యమని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ గోపి, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సైదిరెడ్డి, హుజూర్ నగర్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్రా కపిల్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, శంకరాచారి, దేశినేని రామారావు, సంగు సైది హుస్సేన్, బత్తుల వెంకటేశ్వర రెడ్డి, బుర్రి కొండల్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.